నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, శుక్రవారం 11 ఏప్రిల్ 2025 | JOGULAMBA GADWAL WANAPARTHY

ఏదులలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

హాజరైన పార్టీ శ్రేణులు, ప్రజలు

సభను సక్సెస్ చేద్దాం

- ఏదుల నుంచి నల్లగొండకు నీటి తరలింపు
- కమీషన్ల కోసమే చర్యలు
- గుత్తేదారుల లబ్ధికోసం రైతులకు అన్యాయం
- ఉమ్మడి జిల్లా సీఎం, మంత్రి ఉన్నా సోయి లేదు
- కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, ఏప్రిల్ 10 : గుత్తే దారుల మేలు కోసం.. కమీ షన్లకు కక్కుర్తి పడి కాంగ్రెస్ సర్కారు ఏదుల రిజర్వాయర్ నుంచి నల్ల గొండకు నీటిని తర లించడం సిగ్గుచే టని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. గురువా రం ఏదులలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దొడ్ల రాములు అధ్య క్షతన ఈనెల 27వ తేదీన వరం గల్‌లో నిర్వ హించనున్న రజ తోత్సవ సభను విజయ వంతం చేయాలని నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిం చారు. సమా వేశానికి ని రంజ న్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కా గా, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పటా కులు కాల్చి, కోలా టాలు, మహి ళల బొడ్డెమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. అ నంతరం సమా వేశంలో ఆయన మాట్లా డారు. నల్ల గొండ జిల్లాలో 2ల క్ష ఎకరాలకు సాగునీళ్లు ఇవ్వడానికి రూ.100కో ట్లతో వట్టెం రిజర్వాయర్ నుంచి మేడి కొండ వాగు ద్వారా డిండికి తర లించి సాగు నీళ్లు ఇవ్వొచ్చని, అవగాహన లేక గుత్తేదారులకు లబ్ధిచే కూలుస్తూ కమీ షన్ల కోసం ఏదుల రిజర్వాయర్ నుంచి రైతుల భూములకు న ష్టం కలిగిస్తూ ప్రజా ధనం దుర్వినియోగం చేస్తూ రూ.1,800కో ట్లతో ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొం దించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. అదేవిధంగా గుత్తే దారుల కోసం గొల్ల పల్లి రిజర్వాయర్‌కు ప్రతిపాదన పంపారన్నారు. ఉమ్మడి పాల మూరు జిల్లాకు తల మానికంగా ఏదుల రిజర్వాయర్ కేసీఆర్ ఆశీర్వాదంతో పూర్తి చేశామని, అదేవిధంగా కల్వకుర్తి, పాల మూరు-రంగా రెడ్డి ప్రాజెక్టుల అనుసం ధానంతో కరువును పారద్రో లేందుకు రూ.600కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్టు పూర్తి అయ్యేదని దుయ్య బట్టారు. ఉమ్మడి జిల్లా ప్రయో జనాలు కాపాడలేని మంత్రి జూపల్లి, శాసన సభ్యులు ఇందుకు బాధ్యత వహించాలన్నారు. నిబద్ధతతో ప్రజలకు మేలు చేసేం దుకు కేసీఆర్‌ను ఒప్పించి ఏదులను మండలంగా ఏర్పాటు చేయించి అభివృద్ధి చేశామని, మంది చేసిన పనులకు కాంగ్రెస్ నాయకులు మంగళహారతులు పడుతూ ఉన్న నీళ్లను తరలిం చడం సిగ్గుచే టమన్నారు. స్థానిక ప్రజాప్రతినిధు లు కాలపరిమితి ముగిసిన తర్వాత ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటవుతుందన్న కనీస జ్ఞానంలేని కాంగ్రెస్ నేతలు తాము మండలం తెచ్చామని చెప్పడం సిగ్గుచేటన్నారు. మంచి చేసే కేసీఆర్‌ను కాదనుకొని ఎంత నష్ట పోతున్నారో ప్రజలకు అర్థమైందని, స్థానిక సంస్థల్లో రేవంత్‌రెడ్డి సర్కారుకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమ న్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలన ప్రశ్నిస్తూ, ప్రజలకిచ్చిన హామీ లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రజ తోత్సవా నికి ప్రజలు పెద్ద సంఖ్యలో తర లిరావాలన్నారు. సమా వేశంలో రాష్ట్ర నేత నాగం తిరుప తిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ అశోక్, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు ఇందిర, రమే శ్, సునీల్, లాల్ సింగ్, నాయకులు కృపాకర్‌రెడ్డి, సుల్తాన్, ప్రవీణ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఉస్సేన్, విజయ భాస్కర్ రెడ్డి, స్వామి, బాల్ రెడ్డి విష్ణు, తిరుపతిరెడ్డి, నర్సిం హారెడ్డి, శేషి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

కష్టపడే వారికి పార్టీలో ప్రాధాన్యం : సింగిరెడ్డి

రేవల్లి, ఏప్రిల్10 : కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడేవారికి రానున్న కాలంలో ప్రాధాన్యం ఉంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బీ ఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నేత వాకిటి శ్రీధర్, మాజీ జెడ్పీటీసీ భీమ య్య, మాజీ ఎంపీపీ సేనాపతి, మాజీ వైస్ ఎంపీపీ మధు సూదన్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

గంగాపూర్‌లో వాల్‌రైటింగ్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

- బీఆర్ఎస్ రజతోత్సవానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలి
- కేసీఆర్ పాలనలో తెలంగాణ నెంబర్‌వన్
- గులాబీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 10 : ఈనెల 27వ తేదీన వరం గల్‌లో నిర్వ హించనున్న బీఆర్ఎస్ రజ తోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తర లివచ్చి విజయవం తం చేయాలని పార్టీ జిల్లా అధ్య క్షుడు, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పిలు పునిచ్చారు. గురువారం జడ్చర్లలో ఆయన రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. రాష్ట్ర సాధన కోసం పుట్టి 14ఏండ్లు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు. సాధిం చి తెలం గా ణను కేసీఆర్ అభివృద్ధి పథంలో తీసుకెళ్లారన్నారు. దేశంలో అన్నిరంగాల్లో నెంబర్‌వ న్‌గా తీర్చిదిద్దారని గుర్తుచే శారు. పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడు తున్న తరుణంలో పండుగ వాతావర ణంలో రజ తో త్సవాన్ని నిర్వ హించుకుం టున్నట్లు చెప్పారు. రజతో త్సవ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తర లొస్తున్నారని, జడ్చర్ల నియోజకవర్గం నుం చి దాదాపు 3వేల మంది ముఖ్య కార్యకర్తలు సభకు తరలివెళ్లేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వాల్‌పోస్టర్లు, వాల్ రైటింగ్‌తో రజ తోత్స వ వేడుక ప్రచారం జరుగు తున్నదన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మహబూబ్‌నగ ర్‌లో కేసీఆర్ సభ నిర్వహిం చ నున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. అ నంతరం మండలంలోని గంగా పూ ర్‌లో బీ ఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్‌ను ప్రారంభించారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నేతలు యాదయ్య, రఘుపతిరెడ్డి, గోవ ర్ధన్‌రెడ్డి, ప్రణీల్ చందర్ ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్‌రెడ్డి

- వరంగల్ సభను విజయవంతం చేయాలి
- త్వరలోనే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు
- ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేయాలి
- మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, ఏప్రిల్ 10 : ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా సమస్యలపై పోరా డాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ నెల 27వ తేదీన వరం గల్‌లో నిర్వ హించ నున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని ఆయన పిలు పునిచ్చారు. సింగారం చౌరస్తా సమీపంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నారాయ ణపేట నియో జకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ పిలుపునిచ్చే అన్ని కార్యక్ర మాల్లో నారాయణపేట నియోజకవర్గ కార్యకర్తలు అద్భుతంగా కష్టపడుతున్నారని రాష్ట్ర నాయ కత్వం అభినం దించిందని, మరింత ఉత్సా హంగా ప్రజా సమస్యలపై పోరాడాలని కోరా రు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తిప్పికొ ట్టడంలో బీఆర్ఎస్ నాయ కులు, కార్యక ర్తలు, సోషల్ మీడియా వారియర్స్ ముందు వరుసలో ఉండడం అభినందనీయమన్నారు. సభకు ముందే ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో పార్టీ జెండాలను ఆవిష్కరించాలని సూచించారు. త్వరలోనే డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వం ఉంటుందని, మొదటి సారిగా

హాజరైన మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు

కార్యకర్తలను కాపాడుకుంటాం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, ఏప్రిల్ 10 : అక్రమ కేసులు పెట్టిన పోలీసు అధికారులపై దృష్టి పెడతామని, బీఆ ర్ఎస్ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపా డుకుంటామని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఈనెల 27న వరం గ ల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజ తోత్సవ సన్నా హక సభను విజయవంతం చేయాలని మంగ ళవారం మండల కేంద్రంలో నిర్వ హించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల స మా వేశానికి బీరం హాజరై మాట్లా డారు. అంత కు ముందు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాల నుంచి బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీతో తర లొ చ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమ లులో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. 15నెలల్లోనే ప్రజలు కాంగ్రెస్ పాలనపై విసిగి పో యారని, కేసీఆర్ పాలనను కోరుకుం టు న్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పు డొచ్చినా కొల్లా పుల్ కోటలో గులాబీ జెండా ఎగర వేసే దకు కార్యకర్తలు సిద్ధంగా ఉండా లని పిలుపుని చ్చారు. కేసీఆర్ హయాంలోనే కేతేపల్లి బ్రిడ్జి నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదని ఆరోపిం చారు. చేసిన పనులకు పర్సెం టేజీలు ఇచ్చి బిల్లులు చేయిం చుకునే దుస్థితి నెల కొన్నదని మండిప డ్డారు. కొ ల్లాపుల్ నియోజకవర్గంలో క్రైం రేట్ పెరి గిందని, పోలీసుల అధికారుల దృష్టికి తీసుకె ళ్లినా ప్రయోజనం లేదని ఆరోపిం చారు. సభ కు భారీగా తరలివచ్చి విజయవంతం చేయా లని కోరారు. సమా వేశంలో మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశే ఖర్ నాయక్, అడ్వకేట్ రవి, రాజేశ్‌రెడ్డి, జ్యో తినంద న్‌రెడ్డి, శేఖర్, వీర సాగ్ పాల్గొన్నారు

భవిష్యత్తు బీఆర్ఎస్‌దే..

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 10 : ఎన్నికల్లో కాంగ్రెస్ దొంగ హామీలిచ్చి వాటిని అమలు చేయ లే దని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, అడ్వకేట్ రవి, రాజేశ్‌రెడ్డి, జ్యోతినంద న్‌రెడ్డి, శేఖర్, వీర సాగ్ పాల్గొన్నారు

ఎస్ఎల్‌బీసీలో కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 : నాగర్‌క ర్నూల్ జిల్లాలోని దోమల పెంట ఎస్ఎల్‌బీసీ వద్ద సొరం గులో సహాయక చర్యలు కొన సా గుతున్నాయి. గురువారం సహాయక చర్య ల్లో భాగంగా ప్రమాద ప్రదేశం వరకు కన్వే యర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు చేప ట్టారు. దాదాపు 100 మీటర్ల పొడ వూ బెల్ట్‌ను సొరం గులోకి పొడి గించి దాని ద్వారా తవ్వు తున్న మట్టిని, టీబీఎం మిషన్ శక లాలను బయ టకు తర లించే దకు రెస్క్యూ బృందా లు కృషి చేస్తున్నాయి. ఈ మేరకు గురు వారం ప్రత్యేకా ధికారి శివ శంకర్ మరో సారి రెస్క్యూ బృందాల ప్రతినిధులతో సమా వే శమై పలు సూచనలు చేశారు. కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ అనంతరం మట్టి తొల గింపు పనుల్లో వేగం పెంచాలని సూచిం చారు. సొరం గులో మట్టి కింద చిక్కుకున్న కార్మికుల ఆచూకీ కోసం రెస్క్యూ బృందాలు నిర్వీరామంగా శ్రమిస్తున్నా ఫలితం లేకుం డా పోతున్నది. కన్వేయర్ బెల్ట్ పొడిగింపుతో మట్టి తొల గింపు పను ల్లో వేగం పెంచే అవ కాశాలుఉన్నట్లు ప్రత్యేకా ధికారి పేర్కొన్నారు.

రజతోత్సవానికి భారీగా తరలిరావాలి

- ఈ సభ కాంగ్రెస్‌కు చెంపదెబ్బ కావాలి
- కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ టాప్
- కాంగ్రెస్ ఏడాదిన్నర కాలంలోనే అభివృద్ధి ఢమాల్
- సర్కారు అసమర్థతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అన్నాసాగర్‌లో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 10 : ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ తల పెట్టిన రజ తోత్సవ సభకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తర లొ చ్చాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి పిలుపుని చ్చారు. గురు వారం మండలంలోని అన్నాసా గర్‌లో గల తన నివాసంలో నియోజకవర్గ స్థాయిల కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లా డారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కేసీఆర్ టీఆ ర్ఎస్ పార్టీని స్థాపించి సకల జనులను చైతన్యం చేసి చావు దాకా వెళ్లి స్వరాష్ట్రాన్ని సాధిం చారని గుర్తుచేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిందని చెప్పారు. తాగు, సాగు నీరు, రోడ్లు, తండాలను గ్రామ పంచాయతీలు చేయడం, ప్రజలు అడగని ఎన్నో పథకాలను తీసుకొచ్చి తెలంగాణను రోల్ మాడల్‌గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుంద న్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిం చి రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ చేతగాని పాలనతో దివాలా తీయాల్సిన పరిస్థితులు నెల కొన్నాయన్నారు. అమలుకు సాధ్యం కాని ఆరు గ్యారెంటీల దొంగ మాటలు చెప్పి నేడు వాటిని నెరవేర్చడం చేతగాక ప్రజ లను మభ్య పెడుతూ కాలం వెల్ల దీస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ పూర్తికాక బ్యాంకుల చుట్టూ తిరు గతున్నారన్నారు. ఏడాదిన్నర కావొ స్తున్నా రైతుభరోసా ఒకే దఫా అది కూడా ఎవరికీ సరిగా రాలేదన్నారు. రైతులను రేవంత్‌రెడ్డి నట్టేట ముంచారని మండిప డ్డారు. అభివృద్ధిని గాలికొ దిలేసి కేసీఆర్, బీఆర్ నేతలపై కక్ష పూరిత చర్యలకు పాల్పడడం కాంగ్రెస్ అస మర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఈ నెల 27వ తేదీన దేవర కద్ర నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన వాహ నాలు ఉదయం 9గంటలకు భూత్పూర్ చౌరస్తాకు రావాలని ఆయన కోరారు. ఈ సభ కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ కావాలని కోరారు. అనంతరం కార్యక్ర మానికి సంబం ధిం చి పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ మండలాల అధ్య క్షులు సత్తూర్ బస్వరా జ్‌గౌడ్, జెట్టి నర్సింహా డ్డి, వామన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాముడు, బాలవర్ధన్‌గౌడ్, యాదగిరి, బీఆర్ ఎస్ నాయకులు నారాయణగౌడ్, సత్యనారాయణ, రాజశేఖ ర్‌రెడ్డి, ఇంద్రయ్య సాగర్, గుంత మానిక, విశ్వే శ్వర్, శ్రీకాం త్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నాసాగర్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆల, నాయకులు

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌లో వర్షానికి తడిసిన వరి ధాన్యం

దేవరకద్ర/జడ్చర్ల/అయిజ, ఏప్రిల్ 10 : ఉమ్మడి జిల్లాలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షం రైతు లకు నష్టాన్ని మిగిల్చింది. దేవరకద్ర మండలంలోని వివిధ గ్రామాల్లో ఆర బె ట్టిన ధాన్యం వర్షానికి తడిసిపో యింది. కోయిల్‌సా గర్ ఆయకట్టు రైతులు సాగు చేసిన వరిపంటలు నేల కొరిగాయి. గురు వారం మార్కెట్‌యార్డుకు 1,871 క్వింటాళ్ల ధాన్యం రావడంతో తూకం చేసిన దాదాపు 1000 బస్తాల ధాన్యం తడి సిపో యింది. జడ్చర్ల మండలంలో ఉరు ములు, మెరు పులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో కోతకు వచ్చిన పంటలు నేల కొరిగాయి. జడ్చ ర్ల-మిడ్జిల్ మధ్య ప్రధాన రహదారిపై ఆర బెట్టిన ధాన్యం తడిసిపో యింది. జడ్చర్ల పై ఓవర్ కింద ట్రాఫిక్ జామ్ అయ్యింది. జడ్చర్ల మండలంలో 12.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమో దైందని అధికారులు తెలిపారు. అయిజ పట్టణం లోని తెలంగాణ చౌరస్తా సమీపంలో ఈదురుగాలులకు చెట్టు నేల కొరిగింది. దీంతో నాలుగు గంటలపాటు విద్యుత్ సర ఫరాలో అంతరాయం ఏర్పడింది. నాగర్‌క ర్నూల్ మండలం కుమ్మెర సమీ పంలో పిడుగుపా టుకు చెట్టు కాలిపో యింది. అలాగే పలు గ్రామాల్లో పంట లు నేల కొరిగాయి.



కుమ్మెరలో పిడుగుపాటుకు కాలిపోతున్న చెట్టు, గద్వాలలో కూలిన చెట్టు

లింగమయ్య దర్శనానికి వేళాయే..

- నేటి నుంచి మూడు రోజుల పాటు సలేశ్వరం జాతర

సలేశ్వరం చేరుకున్న భక్తులు

అచ్చంపేట, ఏప్రిల్ 10 : ప్రకృతి రమ ణీయంతో అలరారుతున్న నల్లమ లలోని అంద మైన, ఆధ్యాత్మిక క్షేత్రం సలేశ్వరం లింగమయ్యను కళ్లారచూసి తన్మయత్వం పొందేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజు లపాటు సలేశ్వరం జాతరను నిర్వ హిం చేం దుకు అటవీశాఖ అనుమ తిచ్చింది. కాగా, భక్తులు పెద్ద సంఖ్యలో ఒక రోజు ముందుగానే తర లొ చ్చారడంతో అధికారులు గురువారం ఉదయం 7గం టల నుంచి భక్తులకు దర్శనానికి అనుమ తిచ్చారు. లింగమయ్య స్వామి వారు, వీర భద్రుడు, గంగమ్మకు వారు ప్రత్యేక పూజలు చేశారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- జీవో 21 వెంటనే రద్దు చేయాలి
- పీయూలో ఒప్పంద అధ్యాపకుల నిరసన

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 10 : కాంగ్రెస్ సర్కారు తన మేని ఫెస్టోలో యూనివర్సిటీల్లో పనిచే స్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని పాలమూరు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ పిలుపు మేరకు గురు వారం విధులు బహిష్కరించి పీయూ అడ్మిన్ బిల్డింగ్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం పీయూ ప్రధాన ముఖద్వారం ఎదుట ధర్నా చేప ట్టారు. ఈ సందర్భంగా పీయూటీఏ నాయ కులు మాట్లా డారు. రాష్ట్రంలోని 12 విశ్వ విద్యా యల్లో పని చేస్తున్న 1,270 మంది ఒప్పంద అధ్యాపకులను బేషరతుగా పర్మినెంట్ చేయాలని, జీవో 21 వెంటనే రద్దు చేసి తమకు న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ విశ్వ వి ద్యాల యల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యుల రైజ్ చేయాలని, లేనిప క్షంలో ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పారని, అధికారంలోకి వచ్చాక పట్టిం చుకో పోవడం దారు ణమన్నారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరు తూనే అధ్యాపకులను అరెస్టు చేసి పోలీస్‌స్టే షన్‌కు తరలించడం ఎంత వరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరిం చ పోతే ఆందో ళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. కార్య క్రమంలో అధ్యాపకులు అర్జున్‌కుమార్, శ్రీధర్ రె డ్డి, సిద్ధారెడ్డి, పర్వతాలు, సుదర్శన్‌రెడ్డి, వెంకటేశ్, రవికు మార్, ప్రదీప్, విజయభాస్కర్, ప్రభాకర్‌రెడ్డి, రామ్మోహన్, భూ మయ్య, జ్ఞానేశ్వర్, జిమ్మికార్టన్, శైలేశ్, సురేశ్ పాల్గొన్నారు.

పీయూలో నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు అధ్యాపకులు